ఆదిలాబాద్ వార్త
ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
మంగళవారం 4, ఏప్రిల్ 2023 8 పేజీలు

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

2 లో..

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 43



# పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి



2 లో..

-బిఆర్ఎస్ పాలనను ఎండగడుతూ, లోపాలను ఎత్తి చూపుతూ సాగిన యాత్ర

-19వ రోజుకు చేరిన భట్టి హాత్ సే హాత్ జోడో పాదయాత్ర

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

చెన్నూరు నియోజకవర్గం పోలంపల్లి గ్రామంలో సోమవారం రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ప్రజా సమస్యలపై స్పందించాలని, భట్టి విక్రమార్క సిఎంకెసిఆర్‌కు బహి రంగ లేఖను రాశారు.

# చిరుధాన్యాల వినియోగం, శరీరానికి ఉపయోగం

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

చిరుధాన్యాల వినియోగం ద్వారా శరీరానికి పూర్తి స్థాయి పోషకాలు అందుతాయని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసి పోషణ పక్షంవారోత్సవాల కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్యతో కలిసి హాజరయ్యారు.

-పోషణ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు

--జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



2 లో..



... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

# పౌష్టికాహార లోపంలేని సమాజాన్ని నిర్మించాలి

2 లో..

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి : పౌష్టికాహార లోపం లేని సమాజాన్ని నిర్మించాలని దానికోసం రూపొందించిన పోషణ పక్వాడ్ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. పోషణ మాసం ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమతుల్యమైన పౌష్టికాహారాన్ని అందించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.

# విషాదాన్ని గుండెల్లో దాచుకొని పది పరీక్షకు హాజరైన విద్యార్థి

-ఒక్క పక్క భవిష్యత్తును ఇచ్చిన తండ్రి మృతదేహం, మరో పక్క భవిష్యత్తు నిర్ణయించే పది పరీక్షలు



2 లో..

ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్ష అనేది తొలి మెట్టు లాంటిది. ఇలాంటి కీలక సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. ఈ క్లిష్ట సమయంలో అల్లరుముద్దుగా పెంచిన తన తండ్రి ఆకస్మత్తుగా దూరమైతే ఆ బాధ వర్ణనాతీతం పరీక్షే కాదు. భవిష్యతు పశ్చార్ధకంగా మారుతుంది.

# కరెంటు కోతలు లేని రాష్ట్రంగా తెలంగాణ

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



2 లో..

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

తెలంగాణ రాకముందు రాష్ట్రంలో కరెంటు కోతలు ఉండేవని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంటుకోతలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దినట్లు అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు నాణ్యమైన కరెంటు సప్లై చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. సారంగాపూర్ మండలం సిర్పల్లి గ్రామంలో 33 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సబ్‌స్టేషన్ నిర్మాణంతో లో వోల్టేజ సమస్య తీరడంతోపాటు నిరంతరం క్వాలిటీ కరెంటు అందుతోందన్నారు.

# పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి

**మొదటిపేజి తరువాయి :** లేఖలోని సారాంశం క్లుప్తంగా...గౌరవనీయులైన శ్రీ కే.చంద్రశేఖర్ రావు గారికి, ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నమస్కారం.. విషయం: పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరుతూ.. తెలంగాణలోని ప్రజా సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా నేను మార్చి 16న "పీపుల్స్ మార్చ్" పాదయాత్రను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభించిన విషయం మీకు విధితమే. ఆదివాసులు, గిరిజనులు అధికంగా నివసించే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు, ఖమ్మం, వరంగల్, నల్గొండ తదితర జిల్లాలో కూడా పోడు భూముల సమస్యతో గిరిజనులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పీపుల్స్ పాదయాత్రలో అనేక మంది గిరిజనులు వచ్చి పోడుభూముల సమస్యను నా వద్ద ప్రస్తావించారు. ప్రజాసంక్షేమం, గిరిజానాభివృద్దే ద్యేయంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత మా పైన ఉంది. అందులో భాగంగానే ఈ లేఖ మీకు రాయడం జరుగుతుంది. 2014లో మీరు అధికారవర్గాలు చేపట్టిన తరువాత మీరు రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ అధికారులు పలుమార్లు చేసిన ప్రకటనలతో పోడు హక్కు పత్రాలు అందుతాయని వేలాది మంది గిరిజనులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. మీరు, మీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు నీటి మీద రాతలుగానే మిగిలిపోయాయి. పాదయాత్రలో గిరిజన రైతులు అడుగడుగున ఈ సమస్యను నా దృష్టికి తెచ్చారు. రెవెన్యూ అటవీ శాఖల మధ్య సమన్వయంతో పాటు ప్రభుత్వం వైఖరి చూస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం లబ్దిదారులకు హక్కు పత్రాలు అందజేయడంపై కప్పదాటు వైఖరి అవలంభిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ సమస్యపై గతంలో అమాయక గిరిజన రైతులు, ప్రభుత్వాధికారుల మధ్య పలుమార్లు ఘర్షణలు జరిగినా రైతుల ప్రభుత్వమని చెప్పుకునే మీరు క్షేత్రాస్థాయిలో పరిస్థితులను పట్టించుకోకుండా



గిరిజనులలను వంచించడమే. పోడు భూముల సమస్యను 2014, 2018 అసెంబ్లి ఎన్నికల్లో, నాగర్జున సాగర్, మునుగోడు ఉప ఎన్నికల్లో అస్త్రంగా వాడుకున్న మీరు తర్వాత ఈ సమస్య పరిష్కారాన్ని విస్మరించడాన్ని గిరిజనులు క్షమించరు. "పీపుల్స్ మార్చ్" నా పాదయాత్ర సందర్భంగా ప్రజల ప్రధాన సమస్యగా ఉన్న పోడుభూముల సమస్య పరిష్కారానికి వివిధ సందర్భాల్లో మీరు గుర్తుచేయదలచుకున్నాను. 2018 ఎన్నికల మేనిఫేస్టోలో గిరిజన రైతులకు పోడు హక్కు పత్రాలు ఇస్తానని హామీ ఇచ్చిన మీరు 8 సంవత్సరాలు కావోస్తున్నా ఒక్క గిరిజన రైతుకు కూడా పత్రాలు అందించకపోవడం గిరిజనుల సంక్షేమం పట్ల మీ నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తుంది. 2019 మార్చిలో జరిగిన అసెంబ్లి సమావేశాల్లో పోడు రైతులకు హక్కు పత్రాలిస్తామని సభాముఖాంగా ప్రకటించి మంత్రులతో, అధికారులతో పలుమార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. దీనికి పోడగింపుగా అటవీ భూములలో మీరే స్వయంగా కుర్చీ వేసుకొని కూర్చొని రైతులకు హక్కు పట్టాలిస్తానని సిఎం హోదాలో 2019 జూలై 19న అసెంబ్లిలో హామీ ఇచ్చారు. ఆచరణలో ఆ హామీలన్ని గాలిలో కలిసిపోయాయి. పోడభూముల సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ చైర్మన్‌గా అటవీ, రెవెన్యూ శాఖ మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఉత్సవ విగ్రహంగా మిగిలిపోయాయి. పోడు భూములకు పట్టాలకు సంబంధించి ప్రభుత్వం ఎప్పుడు వాస్తవ లెక్కలు బహిర్గతం చెయ్యకుండా రహస్యంగా ఉంచుతుంది. మాకు అందిన సమచారం మేరకు కొన్ని వాస్తవాలను మీ ముందు ఉంచుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం 2021 నవంబర్ 8 నుండి డిసెంబర్ 8 వరకు పోడు భూముల పట్టాల పంపిణికి దరఖాస్తులు స్వీకరించగా, రాష్ట్ర వ్యాప్తంగా 4.14 లక్షల మంది నుండి 12.46 లక్షల ఎకరాలకు దరఖాస్తులు రాగా, గత ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లి సమావేశాల్లో 11.50 లక్షల ఎకరాలకే పోడు పట్టాలిస్తామని మీరు స్వయంగా ప్రకటించారు. ఉప ఎన్నికలప్పుడు లేదా ఏదైనా పండుగల సందర్భంగా ఆర్భాటంగా తేదిలు ప్రకటించి ప్రచారం చేసుకోవడం , తరువాత విస్మరించడం మీ ప్రభుత్వానికి పరిపాటయింది. మీరు చోరవ తీసుకుని పోడు రైతులకు హక్కుపత్రాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటే అదే పదివేలు, ఈ చర్య గిరిజనులు, ఆదివాసుల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. పోడు రైతుల హక్కు పత్రాలు ఇచ్చి గిరిజనులు, ఆదివాసిల సంక్షేమం పట్ల మీకు ఉన్న చిత్తశుద్దిని నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నాను. పోడు భూముల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయని పక్షంలో కాంగ్రెస్ పార్టీయే శ్వేతపత్రం విడుదల చేసుందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాం. గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధానమైన పోడు భూముల సమస్యల పరిష్కారానికి మీరు చోరవ తీసుకోకపోతే త్వరలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పోడు రైతుల పక్షాన నిలబడి పోరాటాలు చేసుందనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాం. గిరిజన రైతులు రోడ్ల మీదకు రాకముందే మీరు సమస్య పరిష్కరిస్తారని ఆశిస్తున్నాము.

**అభినందనలతో....**

మల్లు భట్టి విక్రమార్క ఎమ్మెల్యే కాంగ్రెస్ శాసనసభ పక్షనాయకులు

పై విధంగా 19 రోజుల తన పాదయాత్రలో ప్రజల సమస్యలపై, ప్రశ్నలు సంధిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి క్లుప్తంగా లేఖను రాసాడు.

# చిరుధాన్యాల వినియోగం, శరీరానికి ఉపయోగం

**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరుధాన్యాల వినియోగంపై ప్రజలందరికి అవగాహన కార్యక్రమం నిర్వహించాలని చిరుధాన్యాలు వినియోగించడం వల్ల కలిగే లాభాలను వివరించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. 2018 సంవత్సరం నుండి సెప్టంబర్, మార్చి మాసాలలో తక్కువ బరువు ఉన్న పిల్లలు 6సం॥ల పిల్లలు కిషోర బాలికలకు చిరుధాన్యాల ద్వారా పౌష్టకాహారం అందించేందుకు మండల గ్రామస్థాయిలలో సంబంధిత శాఖల సమన్వయంతో అంగన్ వాడి కేంద్రాలలో కూడా చిరుధాన్యల ప్రముఖ్యత



గురించి మార్చి 22 నుండి ఈ నెల 3వ తేదీ వరకు పక్షం రోజుల పాటు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, జిల్లాలో పోషక ఆహార లోపాన్ని అధిగమించేందకు మహిళా, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆంగన్‌వాడి సిబ్బంది, సిడిపివోలు సమన్వయంతో కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు. చిరుధాన్యాల వినియోగం ద్వారా ఆనారోగ్య సమస్యలు దూరం అవుతాయని ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం పక్షంల రోజుల పాటు పోషఫ పక్షం కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభకనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడంతో పాటు పోషకాహారంపై ప్రత్యేకంగా చేయించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రదర్శనను సందర్శించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సిడిపివోలు, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు సంబంధింత అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వం మర్చిపోతున్న అంబులెన్స్ యజమానులు

*మంచిర్యాల, ప్రభాతవార్త*

సోమవారం రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ యందు హైదరాబాద్ నుండి డెడ్‌బాడీ తీసుకువచ్చిన అంబులెన్స వారిని భయభ్రంతులకు గురి చేసి డెడ్ బాడీని దింపి తమకు చెందిన అంబులెన్స్‌లో తరలించారని బ్లాక్ మెయిల్‌కు పాల్పడ్డ వైనం... వీరికి సంబంధం లేకున్న ఓ జర్నలిస్టు మృతదేహం ఇంటికి తీసుకువెళ్లడానికి తమకు 2వేలు ఇవ్వాలని డిమాండ్. అంబులెన్సు మాఫియా వ్యవమారం తీరుపై మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో రాస్తారోకో చేపట్టిన జర్నలిస్టులు. అంబులెన్స్



యాజమన్యాల అధ్యక్షుడు ఉపాధ్యక్షుడిపై విచారణ జరిపి కేసు నమోదు డిమాండ్ చేసిన జర్నలిస్టులు.. విచారణ చేసి కేసు నమోదు చేస్తామని పోలీసులు హామీ ఇచ్చారు. పోలీసుల హామీతో అందోళనను విరమించిన జర్నలిస్టులు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

**మొదటిపేజి తరువాయి :** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఆర్జీలను వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.రాంబాబు హాజరై వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులు సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. మొత్తం దరఖాస్తులు 29 వచ్చాయని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని, కేటాయించిన మండలాల్లో పర్యవేక్షిస్తూ హాస్టల్స్, అలాగే అధికారులు పిల్లలతో కలిసి భోజనం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## విషాదాన్ని గుండెలో దాచుకొని పది పరీక్షకు హాజరైన విద్యార్థి

**మొదటిపేజి తరువాయి :** చనిపోయిన తండ్రి మృతదేహం ఇంటి ముందు ఉండగా, కుటుంబసభ్యుల రోదనలు మిన్నటుంతుండగా పుట్టెడు దుఖాన్ని దిగమింగుకొని, హృదయ విదారక స్థితిలో కూడా పదోతరగతి పరీక్షకు హాజరైనాడో విద్యార్థి నిర్మల్ జిల్లా కడెంకు చెందిన నోహిత్ పదవ తరగతి చదువుతున్నాడు. ఇవ్వాళ మోదటి పరీక్షకు హాజరు కావలసి ఉండగా, తన తంౘ్ర వెంకట్ రాత్రి చనిపోయాడు విషాదాన్ని గుండెలో దాచుకుని ఉబికి వస్తున్న కన్నీళ్లను బయటికి కినపించకుండా అపుకుంటూ పరీక్ష కేంద్రానికి వచ్చి పరీక్ష రాసిన రోహిత్‌ని చూసి స్నేహితులు బంధువలు తల్లడిల్లారంటే అతని గుండె లోలోపల ఎంత రోదించిందో రోహిత్‌కు చదువు పట్ల ఉన్న శ్రద్ద చూసి పలువురు చర్చించుకుంటున్నారు. ఇంత చిన్న వయసులో అతని గుండె నిబ్బరం ఎలాంటిదో మనం గమనించవచ్చు.

## కరెంటు కోతలు లేని రాష్ట్రంగా తెలంగాణ : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**మొదటిపేజి తరువాయి :** నియోజకవర్గంలో 50 కి పైగా సబ్‌స్టేషన్లను ఏర్పాటుచేశామని, సారంగాపూర్ మండలంలోనే సుమారు 9 సబ్‌స్టేషన్లు నిర్మించుకున్నామని మంత్రిచెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్నివర్గాలతో పాటే గిరిజనులుకూడా అణచివేతకు, ఆర్థిక వెనుకబాటుకఉ గురయ్యారని, దీని దృష్ట్యా తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే టీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి భారీగా నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు. గతంలో 6 శాతం ఉన్న ఎస్టీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం 10 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తుచేశారు. ఫలితంగా గిరిజనులకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెరిగాయని తెలిపారు. మరోవైపు తండాలు, మారుమూల గూడేలను గ్రామపంచాయతీలుగా చేసి పాలన చేరువచేసిన రాష్ట్ర ప్రభుత్వం వాటి అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తుందని పేర్కొన్నారు. గిరిజన తండాలకు ప్రభుత్వం బీటీ రోడ్లు మంజూరు చేసిందన్నారు. సారంగాపూర్, మామడ, మండలాల్లో అత్యధికంగా ఉన్న గిరిజన తండాలకు బీటీ రోడ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. అనంతరం సారంగాపూర్ మండలం బీరవెల్లి జామ్ గ్రామాల మధ్య రహదారిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు.

## పౌష్టికాహార లోపంలేని సమాజాన్ని నిర్మించాలి

**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమతూల్యమైన పౌష్టికాహారాన్ని అందించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. పోషకాహార లోపం కారణంగా చిన్న పిల్లలలో ఆటకం ఏర్పడుతుందని, గర్భిణిఉలలో పోషకాహారలేమితో తక్కువ బరువు ఉన్న పిల్లలు జన్మిస్తారని తెలిపారు. బాలింతలు, కిశోర బాలికలలో రక్తహీనత లోపం తగ్గించడమే లక్ష్యంగా పోషణ ఫక్వాడ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అందజేయాలన్నారు. చిరుధాన్యాలు పూర్తిస్థాయిలో అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అధికారికంగా దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పాలనాధికారి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డికొమురయ్య జయంతిని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రఎడ్డిలు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న జన్మించారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి ఆయన అమరత్వమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, బీసీ సంక్షేమ అధికారి లోకేష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ చైతన్య స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయిపూలే

**- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రముఖ కవి, వైద్యులు దామెర రాములు రచించిన "నేను సావిత్రిబాయిపూలేను మాట్లాడుతున్నాను"" అనే కావ్య సంపుటిని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చేతులమీదుగా నిర్మల్ కవులు, వైద్యులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితంచేసి చైతన్యస్ఫూర్తి ప్రధాతగా నిలిచిన సావిత్రిబాయి పూలే అన్నారు. ఇలాంటి మహిళా మూర్తి చరిత్రను వచన కవిత్వంలో తీసుకువచ్చిన డాక్టర్ దామెర రాములును మంత్రి అభినందించారు. అణగారిన ప్రజల జీవితాల్లో అక్షరా జ్ఞానాన్ని ప్రసాదించి, తన భర్త మహాత్మాజ్యోతిబాపూలేతో కలిసి సమాజంలో జరిగిన అసమానతలపైన పోరాడిన వీర వనిత జ్యోతిబాపూలే అని కొనియాడారు. భారతదేశ చరిత్రలోనే విద్యను బోధించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, మహిళల అభ్యున్నతి కోసం ఆమె అహర్నిషలు కష్టపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పాల చక్రధారి, డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, డాక్టర్ మురళీధర్, ప్రముఖ న్యాయవాధి కె.వినోద్‌రావు, అడెల్లి పోచమ్మ ఆలయ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, పత్తిశివప్రసాద్, నేరెళ్ల హన్మంతు పాల్గొన్నారు.

# మొదటి రోజు ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలో మొదటి రోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాధికారి ఎ.రవీంధర్‌రఎడ్డి సోమవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 48 పరీక్ష కేంద్రాలలో 9077 మంది విద్యార్థులకు 9701 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలి పారు. ఆరుగురు విద్యార్థులు హాజరుకాలేదని పేర్కొన్నారు. ఈనెల 11వ తేది వరకు పరీక్షలు సాగుతాయని అన్నారు.

**పరీక్ష కేంద్రాల తనిఖీ :**

నిర్మల్ అర్బన్ మండలంలోని 10వ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా పరీక్షల సహాయక కమీషనర్ సిద్ద పద్మ సోమవారం సందర్శించారు. అర్బన్‌లోని విజయ హైస్కూల్, సోమవార్‌పేట్ బాలికల ఉన్నత పాఠశాల, ఈద్గాం వశిష్ట, విన్నర్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు సజావుగా జరిగేటట్లు చూడాలని సీఎస్ డిఓలకు తెలిపారు.

## రబీంద్రలో ఈనెల 7న నవోదయ నమూనా పరీక్ష

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండల కేంద్రంలోనఇ రబీంద్ర ఉన్నత పాఠశాలలో ఈనెల 7వ తేదిన ఉదయం 10 గంటలకు నవోదయ నమూనా పరీక్షను నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆసంవార్ సాయినాథ్ తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈనెల 6వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని, తమ హాల్‌టికెట్‌తో రబీంద్ర పాఠశాలలో సంప్రదించాలని ఆయన అన్నారు. నవోదయ ఎంట్రన్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. మరిన్ని వివరాలకు 9010591915లో సంప్రదించాలని అన్నారు.

## నృత్య ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని దివ్యనగర్ కాలనీకి చెందిన నృత్యమాల నాట్య అకాడమి శిక్షకురాలు ఏలేటి అంజలి రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ డిజిటల్ ఫిలిం ల్యాబ్‌లో నాట్యం ఐకాన్ అవార్డు 2023 నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొన్న శాన్విక వంజరి, మైర రెడ్డి, వేదాన్షి, ఆదిత్య, భార్గవి, చిత్ర, అద్వైతలు ప్రతిభ కనబరిచి అవార్డు పొందడం సంతోషంగా ఉందని, వీరందరినీ శిక్షకురాలు ఏలేటి అంజలి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## దేగాంలో ఉపాధిహామీ పనులు ప్రారంభం

భైంసారూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాం గ్రామంలో ఉపాధిహామీ పనులు ప్రారంభమై సోమవారం రోజు చెరువులో పూడికతీత పనులను కూలీలు నిర్వహించారు. కూలీ పనులు చేస్తున్నప్పటికి కూలీలకు సరైన వేతనాలను అధికారులు ఇవ్వడం లేదని కూలీలు మొరపెట్టుకుంటున్నారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా కూలీల కోసం వేల కోట్లు ఖర్చుచేస్తున్న ప్రభుత్వం ఉపాధి కూలీల జీవనానికి భరోసానిచ్చిందన్నారు. అధికార యంత్రాంగం నిర్విరామ కృషి ఫలితంగా ఉపాధిహామీ పథకం అమలులో రాష్ట్రం జాతీయస్థాయిలో అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచింది. కానీ కూలీలు మాత్రం మండే వేసవిలో పనులు చేస్తున్నా వారికి అధికారులు కల్పించాల్సిన కనీస అవసరాలను కూడా కల్పించకలేకపోతున్నారు. ఇంటినుంచి మంచినీటిని తీసుకుని వస్తున్నామని, ఇక ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్యం వంటి సౌకర్యాల జాడే కనిపించడం లేదని కూలీలు వాపోతున్నారు. ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో నిరాశ చెందుతున్నారు.పనులు చేసినా కూడా సకాలంలో డబ్బులు రాకపోతే తమ కుటుంబాలను ఎలా పోషించుకునేదని కూలీలు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

నిర్మల్ వార్త

## పంటపొలాల్లో రైతుల ప్రత్యేక పూజలు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ద్వాదశి( అంబలి బార్స్) సందర్భంగా సోమవారం రైతులు వేకువజామున నుంచే పంట పొలాలకు వెళ్లి ముహూర్తం పూజలు నిర్వహించారు. రైతులు ఉగాది పండుగ తర్వాత అంబలి బార్స్ రోజున సైతం పంట చేనులో ప్రత్యేక పూజలు నిర్వహించి వ్యవసాయ పనులను ప్రారభించడం ఆనవాయితీగా వస్తుంది. దీంతో ఉదయాన్నే రైతులు పొలంబాట పట్టారు. పంట చేనులో పూజలు నిర్వహించి వ్యవసాయ పనులను ప్రారంభించారు. వర్షాలు పుష్కలంగా పడి పంటలు బాగా పండాలని భూతల్లికి మొక్కుకున్నారు. అనంతరం పంట చేనులో కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపిడివో

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని ముద్గల్ గ్రామపంచాయతీ పరిధిలో గల సరస్వతి నగర్‌లోని ఫీల్డ్ ఛానల్ పనులను సోమవారం ఎంపిడివో సురేష్‌బాబు పరిశీలించారు. మారుతి కుంట నుంచి పిప్రి గ్రామ సమీపంలో గల సాహెబ్‌రావు వ్యవసాయక్షేత్రం వరకు పూడిక తీసే పనులు ప్రారంభించారు. 35 మంది ఉపాధి కూలీలు పనుల్లో పాల్గొన్నారు. సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంచందర్, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ సాహెబ్‌రావు, ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ దత్తాద్రి, తదితరులు ఉన్నారు.

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రాంచందర్ అన్నారు. ముధోల్ మండలంలోని ముద్గల్ గ్రామంలో సోమవారం ఉపాధిహామీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ సంవత్సరం ఉపాధిహామీ ద్వారా కూలీలకు పనులు కల్పిస్తున్నారని తెలిపారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతీ ఒక్కరూ ఉపాధిమామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మెన్ సాయిరాం, ఎంపిటిసి ఆత్మస్వరూప్, ప్రకాష్, ఏపివో శిరీష, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపీ వైద్యుడు అదృశ్యం, కేసు నమోదు

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలోని మహాలింగి గ్రామానికి చెందిన కర్పె గంగాధర్(32) అనే ఆర్‌ఎంపీ వైద్యుడు అదృశ్యమైనట్లు ఎస్ఐ విక్రమ్ సోమవారం తెలిపారు. ఈనెల 1వ తేదిన ఇంట్లో నుంచి బయటకి వెళ్లి తిరిగి రాలేదని, దీంతో బాధితుని తండ్రి పీరాజీ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఆచూకీ తెలిపిన వారు తానూర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

మంచిర్యాల వార్త

# గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**-మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు**

దండేపల్లి, ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధితో పాటు పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యధిక నిధులు మంజూరు చేస్తుందని మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని తాళ్లపేటలో మన ఊరు- మన బడి కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాలకు మంజూరైన 19లక్షల రూపాయల అంచనా విలువతో మౌళిక సదుపాయల కల్పన పనులకు భూమిపూజ చేశారు. అనంతరం తాళ్లపేట, నాగసముద్రం, మ్యాదరిపేట, పాత మామిడిపల్లి గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు- మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలలో అభివృద్ది చేయడం జరుగుతుందని ప్రాథమిక పాఠశాలలను అన్ని రకాలుగా అభివృద్ది చేసి విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయడం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామాన సిసి రోడ్లు ఏర్పాటు చేసి గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం అత్యధిక నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, డిసిఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, రైతు కన్వీనర్ మోటపలుకుల గురువయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, సర్పంచ్ కుర్సెంగ కళావతి, ఎంపిటిసి కంది హేమలత, ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి, విద్యాకమిటి చైర్మన్ ఇమ్రాన్ ఖాన్, యంఈవో రవీందర్, ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బండారి మల్లేషన, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, నాయకులు పత్తిపాక సంతోషన, నలిమెల మహేష్, ఎల్లురి వేణు, మ్యడ దయాకర్, రాజశేఖర్, నలిమెల సుధీర్, లక్ష్మన్ గౌడన, సంపత్, దావుద్ ఖాన్, ముత్తె లచ్చయ్య, గొల్ల సత్తయ్య, సుంగు, అర్జం రమేషన, రవి గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ చలివేంద్రం ప్రారంభం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని ఐబి చౌరస్తా వద్ద అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అభినవ చలివేంద్రాన్ని ఎంపీపీ ప్రణయ్ కుమార్, జెడ్పిటీసి బానయ్య, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా బాటసారులుగా ప్రయాణికులకు దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా అభినవ్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా ఈ చలివేంద్రం ద్వారా కార్యక్రమం నిర్వహిస్తున్నామని చల్లటి మినరల్ వాటర్, నిమ్మరసం, రస్నా, అంబలి, రాగి జావా పంపిణి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిరంగి శంకర్, డిప్యూటి ఎంపీడీవో వేణు గోపాల్, ఉపాధి హామీ ఇంజనీర్ సత్యనారాయణ, నాయకులు రాజన్న, పోచన్న, రమేష్న, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రి ఏరియా జియంగా మోహన్ రెడ్డి

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియా నూతన జియంగా జి. మోహన్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఆర్జీ-3 ఓసిపిలో ప్రాజెక్ట్ ఆఫిసర్గా విధులు నిర్వహించి పదోన్నతిపై మందమర్రి ఏరియా జియంగా రావడం జరిగింది. అతనికి మందమర్రి ఏరియా ఉన్నత అధికారులు జియం ఆఫీస్ హెచ్ఓడిలు పుష్పగుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

## శివాజిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

చింతలమానేపల్లి ,ప్రభాతవార్త:

ఆరెకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీపై ఇటీవల కొందరు దుండ దగులు దాడి చేశారని వారిని కఠినంగా శిక్షించాలని ఆరెకుల సంఘం రాష్ట్ర కార్య దర్శి దుబ్బుల వెంక య్య డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల నుండి ఆరెకుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని అన్నారు. దుండగులను శిక్షించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎంపీపీ నానయ్య, ఆరె సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

**- మున్సిపల్ కమీషనర్ అంజయ్య**

కాగజ్నగర్ ,ప్రభాతవార్త:

కాగజ్నగర్ పట్టణంలోని 2023-24 ఆర్థిక సంవత్సరంకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఏప్రిల్ 30వ తేదీలోపు ఆస్తిపన్ను చెల్లించే వారికి 5శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని సోమవారం మున్సిపల్ కమీషన్ ఎస్.అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు ఇట్టి గొప్ప అవకాశం సద్వినియోగం చేసుకొని ఆస్తిపన్నులు, నల్లాబిల్లులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## దండేపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె. ప్రసాద్

దండేపల్లి, ప్రభాతవార్త



దండేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా కె. ప్రసాద్ సోమవారం బాధ్యలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐ విధులు నిర్వహించిన ఎం.సాంబమూర్తి సిఎస్బి మంచిర్యాలకు బదిలీ కావడంతో నూతన ఎస్ఐ కె.ప్రసాద్కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ప్రసాద్కు బదిలీపై వెళ్తున్న సాంబమూర్తితో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## ఐకెపి వీవోల సమ్మె నోటీసు

హాజీపూర్, ప్రభాతవార్త



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న గ్రామైక్య సంఘం సహాయకులు సోమవారం నుండి సమ్మె చేపట్టారు. ఏపిఎం గడ్డం శ్రీనివాస్ గౌడ్కు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసు అందజేశారు. వీవోఏలకు కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా కల్పించాలని, ఐడి కార్డులు ఇవ్వాలని, జీవో నం.58ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు వినయ్ మాట్లాడుతూ రూ.3వేల 900 రూపాయల వేతనంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్, మహేందర్, అల్లంల చంద్ర శేఖర్, శ్రీనివాస్, యశోద, రమాదేవి, లక్ష్మణ్, శారద, పద్మ సరస్వతి, స్రవంతి, సత్తయ్య, సుమన్,జ్యోతి, సాగరిక, లక్ష్మీ, లత, సుమలత, అర్చన, కమలకర్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

మంచిర్యాల, ప్రభాతవార్త

సోమవారం దొడ్డి కొమురయ్య 96వ జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో బైపాస్ రోడ్లోని అమరవీరుల స్థూపం దగ్గర ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ పట్టణ కార్యదర్శి బోలిశెట్టి లక్ష్మణ్, పట్టణ కోశాధికారి సల్లా విజయ్, పట్టణ కార్యదర్శి బద్ది శ్రీనులతో పాటుగా బీసీ సీనియర్ నాయకులు కలవల సుధాకర్రావు రఘుపతి రావు, బియ్యాల సత్తయ్య రాజకొండ శంకర్ తదితరులు హాజరయ్యారు.

## బెల్లంపల్లి ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన సర్వర్ ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని పోషిస్తూ ఉండేవాడు. ఇంటి యజమాని సర్వర్ అకాల మరణంతో మంచిర్యాల పట్టణ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అతని మంచి తనాన్ని గుర్తు చేసుకొని అతని కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయం, బెల్లంపల్లి మెడికల్ షాప్స్ తరుపున 10వేలు మొత్తం 60వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలేశ్వర్, శ్రీనివాస్, నరేష్, గోవింద్, గడ్డం శ్రీనివాస్, ఈగం శ్రీనివాస్, మల్లేష్, రమేష్, సంతోష్, శ్రీధర్,రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**-మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్సాగర్ రావు**

దండేపల్లి, ప్రభాతవార్త



ఈ నెల 8 శనివారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఐసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు అన్నారు. సోమవారం ముత్యంపేటలోని ఏఎల్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో జనం తరలిరావాలని అన్నారు. ఈ నెల 8 శనివారం నాడు సాయంత్రం నాలుగు గంటలకు జరిగే భారీ బహిరంగ సభకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కే. వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ కాంగ్రెస్ నేతలందరూ ఈ సభ హాజరవుతున్నారని ఈ ఏడాది చివరి అఖరిలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున మంచిర్యాలలో పెట్టే ఈ సభ రేపు జరగబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ దశ దిశను నిర్ణయించే సభ అని పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ సభను ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం త్రిమూర్తి దండేపల్లి ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదోతరగతి విద్యార్థుల కోసం ఉచిత ఆటోల ఏర్పాటు

**చింతలమానేపల్లి ,ప్రభాతవార్త:**



ఈ గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేదు. సమయానికి రావు. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు దాదాపుగా పది కిలోమీటర్లు వెళ్లి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి నెలకొంది. పరీక్ష కేంద్రానికి వెళ్లడం ఎలా అని విద్యార్థులు బాధపడుతున్న వేళ వారికి నేనున్నాను అంటూ ముందు వచ్చారు. సామాజిక సేవకుడు గుర్లె శ్రీనివాస్. విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లేందుకు రెండు ఆటోలను శ్రీ శివసాయి యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ ఏర్పాటు చేశాడు. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుండి 10వ తరగతి విద్యార్థులకు చింతలమానేపల్లి మండల కేంద్రంలో పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లేందుకు ఎస్ఆర్ఎస్ యూత్ వేల్ఫేర్ సొసైటి ఆద్వర్యంలో యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ 2 ఆటోలను ఏర్పాటు చేశారు. డబ్బా గ్రామం నుండి మండల కేంద్రానికి 9 కిలోమీటర్ల దూరం ఉంది. పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు సమయానికి యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ సొంత ఖర్చులతో ఆటోలు ఏర్పాటు చేసి మానవత్వం చాటుకున్నాడు. ఈ సందర్భంగా మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకుని కన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు 10వ తరగతి పరీక్షల నిమిత్తం పరీక్షలు రాసేందుకు విద్యార్థులకు 6 రోజుల పాటు పరీక్ష కేంద్రానికి సొంత ఖర్చుతో రెండు ఆటోలు ఏర్పాటు చేసిన శ్రీనివాస్‌ను విద్యార్థులు, ,వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎద్దు ప్రకాష్, యూత్ సభ్యులు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్రం భీం జిల్లా పదాధికారుల సమావేశం

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:**

కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా పదాధికారుల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జి జొర్రీగల శ్రీకాంత్, ఆసిఫాబాద్ పాలక్ కాసిపేట లింగయ్య, సిర్పూర్ నియోజకవర్గ ప్రబారి రాజమౌళిగౌడ్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బూత్ స్వశక్తి కరుణ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్క బీజేపి నాయకులు కార్యకర్తలు పూర్తి చేయాలని అన్నారు. అదే విధంగా (పల్లె పల్లెకు ఓబీసి ఇంటింటికి బీజేపి) అని ఓబీసి మోర్చా పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్ల మెంట్ కోకన్వీనర్ కొలిపాక కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆత్మారాం నాయక్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాళిదాసు, రాష్ట్ర ఓబీసి మోర్చా కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, సీనియర్ నాయకుడు హరీష్‌బాబు, జిల్లా ఉపాధ్యాక్షులు ముత్త అశోక్‌కుమార్, జిల్లా ఉపాధ్యాక్షులు ఖాండ్రే విశాల్, జిల్లా ఉపాధ్యాక్షులు చన్కపురి గణపతి, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయ, జిల్లా కార్యదర్శి కార్యదర్శి రాజేందర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి తుమ్మడే భాస్కర్, జిల్లా కార్యదర్శి రాంటెంకి సురేష్, జిల్లా ఓబీసి మోర్చా కార్యదర్శి సభ్యులు సత్యనారాయణ, సీనియకులు నాయకులు



నారాయణ, కన్వీనర్ వీరభద్రచారి, అశోక్, నగేష్, రాజు, తిరుపతి, నరసింహరెడ్డి, సత్యనారాయణ, సుధాకర్,, మాచర్ల శ్రీనివాస్, ఎల్ములు శంకర్, వానుపటేల్, తిరుపతిగౌడ్, జాడి దిగంబర్, జుంగరి మధూకర్, ధనుంజయ్, అమిత్ విశ్వాస్, చేరాల శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్ క్రాష్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త:**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ కళాశాలల విద్యార్థులు ఎంసెంట్ క్రాష్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్య, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఎంసెట్ వేసవి శిక్షణ ప్రారంభమైందని, ప్రతీ రోజు ఉదయం 6.30 గంటల నుండి 10.50 వరకు మరియు సాయంత్రం 5 గంటల నుండి 7.45 వరకు వివిధ సబ్జెక్టులపై నిపుణులైన అధ్యాపకుల తరగతులు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్లకు ఇప్పటికే సంబంధిత జూమ్ లింగుల పీడీఎఫ్ ఫైల్‌ను పంపించారిన, విద్యార్థులు ఆయా లింకుల ద్వారా ప్రతీ రోజు జూమ్ తరగతులకు హాజరై ఉచిత ఎంసెట్ శిక్షణ పొందవచ్చని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిపుణులైన అధ్యాపకులచే రూపొందించబడిన తరగతులు ఎంసెట్ రాయబోతున్న విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు ఉచిత క్రాష్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా శివాజి వర్ధంతి వేడుకలు



**చింతలమానేపల్లి ,ప్రభాతవార్త:**

చింతలమానేపల్లి మండల కేంద్రంలోని శివాజి చౌరస్తాలో ఛత్రపతి శివాజి వర్ధంతి వేడుకలను సోమవారం ఆరెకుల సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. శివాజి అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడవాలని పలువురు మాట్లాడారు. శివాజి హిందూ సమాజ స్థాపన కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య, ఆరె సంఘం మండల అధ్యక్షుడు తోంబ్రే శ్రీనివాస్, డుబ్బుల వెంకయ్య, ఎల్ములే మల్లయ్య, మారుతి, రాజ న్న, యూత్ అధ్యక్షుడు మ హేష్, డోకే శ్రీనివాస్, లక్ష్మణ్, శంకర్, మహేష్, కిరణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహరాజ్ వర్ధంతి

**సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త:**

శ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ 343వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని సిర్పూర్ (టి) మండలంలోని మండల కేంద్రంలోని న్యూ కాలనీలో ఛత్రపతి శివాజీ విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ



మహరాజ్ స్వరాజ్యం నిర్మాణం కోసం పాటు పడ్డాడని ఆయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె సంఘం మండల అధ్యక్షుడు చన్కపురి శంకర్, గ్రామ అధ్యక్షులు బోయర్ రమేష్, చౌదరి భగవన్, కిషన్, సుధాకర్, లక్ష్మయ్య పటేల్, రావూజి ఆశన్న, జైరామ్, దిలిప్, దోను పటేల్, మహేష్, కిరణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# మొదటి రోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**బెజ్జూర్ ,ప్రభాతవార్త:**



బెజ్జూర్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. రెండు పరీక్ష కేంద్రాల్లోనూ విద్యార్థులు పరీక్ష సమయానికి కంటే ఒక గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకొని వారి హాల్ టికెట్ నెంబర్లను సరిచూసుకున్నారు. మొదటి రోజు కేజీబీవీ పరీక్ష కేంద్రంఒల 129 మంది విద్యార్థులకు గాను 128 మంది పరీక్షలకు హాజరయ్యారని, ఒకరు గైర్హాజరయ్యారని మరియు జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో 144 మంది విద్యార్థులకు గాను 141 మంది పరీక్షలకు హాజరయ్యారని ముగ్గురు విద్యార్థులు గైర్హాజైనట్లు చీఫ్ సూపరింటెండెంట్‌లు హన్మంతు, అశోక్‌కుమార్ తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు వారు తెలిపారు.

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**దహెగాం ,ప్రభాతవార్త:**



దహెగాం మండలంలోని సోమవారం ఉదయం రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు పీరక్ష సమయానికి కంటే ఒక గంట ముందే చేరుకుని తమ హాల్ టికెట్ నెంబర్లు సరి చూసుకున్నారు. మొదటి రోజు కేజీబీవీ పరీక్ష కేంద్రంలో 114 మంది విద్యార్థులకు 113 హాజరయ్యారని హై స్కూల్‌లో 148 మంది విద్యార్థులకు 146 మంది విద్యార్థులు హాజరయ్యారని ముగ్గురు గైర్హాజరయ్యారని సీఎస్ నరేందర్, శ్రీనివాస్‌గౌడ్‌లు తెలిపారు. మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు వారు తెలిపారు.

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం

**చింతలమానేపల్లి ,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మొత్తం 93 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 93 మంది విద్యార్థులు హాజరయ్యారని, అలాగే కేజీబివి పాఠశాలలో మొత్తం 139 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 138 మంది హాజరు అయ్యారని, ఒకరు గైర్హాజరయ్యారని అధికారులు విద్యాధికారి సోమయ్య తెలిపారు. ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహించారు. పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి.

# గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు, డీడీ దిలీప్‌కుమార్‌లు అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. రైతుబంధు, రెండు పడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలంటూ దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి కొమురం బాలు, ఓఎస్డీ కిష్టయ్య, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఏఓ రాంబాబు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్**

ఉట్నూర్, ప్రభాతవార్త:



10వ తరగతి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ అన్నారు. సోమవారం నుంచి ఉట్నూర్ మండల కేంద్రంలో ప్రారంభమైన పరీక్షలకు 10వ తరగతి విద్యార్థులు మనోధైర్యం ఆత్మ విశ్వాసంతో పరీక్షలు బాగా రాయాలన్నారు. ఎండలు తీవ్రంగా పెరుగుతున్న దృష్ట్యా మండల కేంద్రంలో పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యార్థులకు అందుబాటులో తాగునీరు ఉంచాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, అలాగే విద్యార్థులు పరీక్షలు రాస్తున్న సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. అలాగే వైద్య శాఖ నుంచి ఏఎన్ఎం, జీఎన్ఎంలను ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అందుబాటులో ఉంచాలని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో వెల్ బేబీ షో కార్యక్రమం

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో వెల్ బేబీ షో కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పోషణ్ అభియాన్, పోషణ పక్షం, చినన పిల్లల పట్ల ఏ పోషక ఆహార పదార్థాలు ఇవ్వాలి, దీని పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ప్రతి ఒక్క అంగన్‌వాడీ సెంటర్ నుంచి హెల్దీగా ఉండే ఒక్కొక్క పిల్లల్ని తీసుకొని వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సెంటర్ ఉపాధ్యాయురాలు స్వప్న, సంగీత, పొచ్చక్క, సుచరిత, పద్మావతి, ఉపాధ్యాయురాలు, ఆయమ్మలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## కస్టమర్‌ను ఒక సేవకుడిలా భావించి పని చేసుకోవాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:



వచ్చే ప్రతి కస్టమర్‌ను ఒక సేవకుడిలా భావించి పని చేసుకోవాలని జడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని కోర్టికల్ గ్రామంలో పేటీఎం సర్వీస్ పాయింట్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే కష్ట కావడంతో వచ్చే ప్రతి కస్టమర్‌ను ఒక సేవకుడిలా భావించాలన్నారు. గ్రామంలో ఉన్న యువత మంచి నైపుణ్యాలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈసందర్భంగా అనిల్ జాదవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏపీసీఎస్ మాజీ చైర్మన్ నానక్ సింగ్, శ్రీను సర్పంచ్, నారాయణ సెట్, గులాబ్, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, రాజేశ్వర్, భీంరావు , ఎంపీటీసీ ఖనల్ సింగ్, సురేష్‌పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జమ మసీదులో దారుల్ అన్సార్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లిం పలు పేదల కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేసి ఉదారతను చాటుకున్నారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మా సొసైటీ ఆధ్వర్యంలో చేయడం అదృష్టంగా భావిస్తున్నామని సొసైటీ జిల్లా అధ్యక్షులు హఫీజ్ నదిముద్దీన్ ఖాజీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హాఫీస్ ఆరీప్ ఖాన్, కార్యదర్శి ఖిజర్ అహ్మద్ యాపై అతా ఉల్లా సొసైటీ గ్రామ అధ్యక్షులు ఎస్కె వసిముద్దీన్, ఉపాధ్యక్షులు కలీం, గ్రామస్తులు పద్మాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కృష్ణయ్య, అజరుద్దీన్, మోసిన్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఉన్ననాళ్లు రాష్ట్రంలో అభివృద్ధికి లోటు లేదు

**- ఎమ్మెల్సీ గంగాధర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఖండించి రైతులు కేంద్ర మెడలు వంచారని, అదేవిధంగా దేశంలో పెరుగుతున్న నిత్యావసర ధరల సెగ సైతం త్వరలోనే మహిళల నుంచి కేంద్రానికి తగలనుందని ఎమ్మెల్సీ గంగాధర్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, ఎమ్మెల్యే జోగురామన్నలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కేంద్రం వైఫల్యాలను ప్రజల ముందుంచాలన్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజెప్పాలని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీ గొడం నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్ర విజయలక్ష్మి రాజు, ఎంపీపీ గండ్రత్ రమేశ్; నాయకులు మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## చలివేంద్రం ఏర్పాటు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండల పరిసరా ప్రాంతాల నుంచి ఇంద్రవెల్లి కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల కో ఆప్షన్ సభ్యులు మిర్జా జిలానీ బేగ్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పీఏసీఎస్ చైర్మన్ దోంగ్రే మారుతి అన్నారు. సోమవారం చలి వేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభిచారు. అనంతరం మాట్లాడారు. మండల పరిసరా ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమాజ సేవలో ముందుండి సేవలను అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మిర్జా జిలానీ బేగ్, ఎంపీటీసీ మడావి భీంరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమాసే, వెంకట్‌రావు, మాజీ ఎంపీపీ కనక తుకారాం, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మసూద్, సామాజిక కార్యకర్త ఎండి జునేద్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించిన బలరాం జాదవ్

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని మర్లపల్లి గ్రామంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు రాయడానికి బోథ్ వెళ్లాల్సిన పరిస్థితి గుర్తించిన తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ విద్యార్థులు పరీక్షలు రాయడానికి రవాణ సౌకర్యం కల్పించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులు బలరాంకు ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు శ్రీమంతం

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని కూర గ్రామంలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం చేశారు. పెందూర్ సుష్మ అనే గర్భిణీకి కూర గ్రామ సర్పంచ్ అడ్డి లత వెంకట్ రెడ్డి పూలు, గాజులు, చీర, పండ్లు ఇచ్చి శ్రీమంతం చేశారు. గర్భిణులు, తల్లులు, పిల్లలు చిరుధాన్యాలపై అవగాహన అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు, గ్రామ సర్పంచ్ వివరించారు. రాగులు, సజ్జలు, మొక్కజొన్న, తదితర చిరుధాన్యాలు గర్భిణీ తింటే పుట్టే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అడ్డి లతా వెంకటరెడ్డి, ఒకటవ అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు నరసమ్మ, ఆశ వర్కర్ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వాసుకి, గ్రామ వార్డు మెంబర్లు లక్ష్మి, శకుంతల, ఆయమ్మ పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం

## -వికలాంగురాల అర్జీని బయటకు వచ్చి స్వయంగా స్వీకరించిన కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. లక్షెట్టిపేట మండలం చెంచల్ గూడ గ్రామానికి చెందిన కర్నె గోపాల్ గత ఏండ్లుగా తన పేరిట రెండు ఇండ్లు ఉన్నాయని 2016లో తనకు ఎలాంటి సమాచారం లేకుండా మరోకరి పేరిట మార్చారాని దీనిపై విచారించగా తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసి మున్సిపల్ రికార్డులలో పేరు మార్చరాని తెలిసిందని, ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు మండలం కత్తెరశాల గ్రామానికి చెందిన దాసరి అంకు తన భర్త పేరిట నుండి తనకు విరాసత్ ద్వారా రావాలసిన భూమి మరోక వ్యక్తి పేరిట పట్టా చేశారని, పట్ట రదుదన చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జి సమర్పించారు. చెన్నూరు మండలం అంగ్రాజుపల్లి గ్రామానికి చెందిన రత్న రోహిత్ తనకు గల పట్టా భూమిని బ్లాక్ లిస్టులో చేర్చరాని, తనకు వారసత్వంగా సంక్రమించిన పట్టభూమిని బ్లాక్ లిస్టు నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని జాఫర్‌నగర్‌కు చెందిన కిచి జగత్‌సింగ్ తన భార్య పేరిట రెండు పడకగదుల ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరు అయిందని, అమె మృతి చెందినందున తన పేరిట ఇళ్ల మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తుడి సంధ్య తన తండ్రి పేరిట గ్రామ శివారులో ఉన్న భూమిని ఆయన చినపోయినందున తన కుటుంబ సభ్యులకు సమాన వాటాలుగా పంపిణి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండల కేంద్రానికి చెందిన కస్తూరి శ్రీనివాస్ తన హాజీపూర్ శివారులో ఉన్న భూమి విస్తర్ణంలో పది గుంటలు తక్కువగా వస్తుందని, సర్వేయర్‌తో కొలిపించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం అమరావతి గ్రామానికి చెందిన ఎం.బ్రహ్మయ్య తమ తాతల నుండి వారసత్వంగా సంక్రమిస్తున్న తమ పట్టా భూమిలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం మద్దికల్ గ్రామస్థులు తమకు చెందిన పట్టాభూమి ధరణి రికార్డులలో తక్కువ విస్తర్ణం నమోదు అయిందని సవరించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టి పేట మండలం దౌడపల్లి గ్రామినికి చెందిన ఎం.వెంకటసుధాకర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ టెక్నిషియన్ నియామకంలో అనుభవం, ఉన్నత చదువు కలిగిన నిరుద్యోగి అయిన తనకు అవకాశం కల్పించాలని దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని ఎంసిసి కాలనీకి చెందిన సిరిపెల్లి తిరుపతి తన కుమారుడు హర్షిత్ మానసికదివ్యాంగుడని, వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం జంగాల్‌పేట గ్రామానికి చెందిన నల్లగుంట భూమయ్య తనకు వారసత్వంగా సంక్రమిస్తున్న పట్టాభూమిని కొందరు అక్రమంగా తన పేరిట పట్టా చేసుకున్నారని, ఈ విషయమై కోర్టులో కేసు కొనసాగుతుందని ఇట్టి భూమిని బ్లాక్ చేసి రైతుబంధు బ్యాంక్ రుణాలు, అమ్మకాలు, కొనుగోలు జరగకుండా నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారంల మండలం మద్దికల్ గ్రామానికి చెందిన చీర్ల లక్ష్మీ గ్రామశివారులో తన తాత నుండి బహుమతిగా భూమి వచ్చిందని కానీ ధరణి ఆన్‌లైన్ మరోకరికి చూపిస్తుందని దీనిని సవరించి పట్టా పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని బరంపూర్ గ్రామంలో వారం రోజుల క్రితం పుర్రె చిన్న గంగన్న నివాస గృహం కాలిపోయింది. సోమవారం లచ్చంపూర్ సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. నిత్యావసర సరుకులను, ఆర్థిక సాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వమే అండగా ఉండి వీళ్ల అభివృద్ధి చేయాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గడుగు పొచ్చన్న, లచ్చంపూర్ సర్పంచ్ గంగమ్మ రాజేశ్వర్, గజానంద్, సత్యనారాయణ, స్వామి, గోవింద్, నరేష్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

దహెగాం , ప్రభాతవార్త:



పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఆదేశాలనుసారం కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్ సూచనల మేరకు పెంచికల్‌పేట్ ఎక్స్‌రోడ్డు వద్ద కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు చలివేంద్రాన్ని ప్రారంభించారు. దాదాపు 100 మందికి మజ్జిగను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దహెగాం ఎస్ఐ సనత్‌కుమార్, రైతు సమన్వయ సమితి మండల ధ్యక్షుడు కంబగోని సంతోష్‌గౌడ్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, నాయకులు మహేష్‌గౌడ్, సునిల్, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## హోమియోపతి ఉచిత చికిత్సాలయం పున: ప్రారంభం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:



కాగజ్‌నగర్ పట్టణంలో మహవీర్ జయంతి సందర్భంగా భగవాన్ మహవీర్ కళ్యాణ్ షమితి వారి ఆధ్వర్యంలో హోమియోపతి చికిత్సను సోమవారం నుండి పున: ప్రారంభించినట్లు సమితి సభ్యులు సుభాష్ చంద్ర ఛాజేడ్ తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా కారణంగా గత మూడు సంవత్సరాలుగా హోమియోపతి చికిత్సాలయాన్ని మూసి ఉందని, మహవీర్ జయంతి సందర్భంగా ఈ చికిత్సాలయాన్ని డాక్టర్ నాగ నిఖిత ఆధ్వర్యంలో పున: ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు. పట్టణ ప్రజలు హోమీయోపతి చికిత్స కేంద్రాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగ నిఖిత, సుభాష్ చంద్ర ఛాజేడ్, రవీందర్ సింఘ్వి, సౌరబ్ సింఘ్వి, ప్రవీణ్ జైన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవతరగతి తెలుగు పరీక్ష

జన్నారం, ప్రభాతవార్త

తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పదవతరగతి చివరి పరీక్షలలో భాగంగా జన్నారం మండల కేంద్రంలో ఏర్పటు చేసిన పరీక్ష కేంద్రాల్లో సోమవారం రోజున విద్యార్థులకు జరిగిన పదవతరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండలంలో పదవతరగతి చదువుతున్న మొత్తం విద్యార్ధిని విద్యార్థుల సంఖ్య 647 ఉండగా ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హజరుకాలేదని ఎంఈవో విజయన కుమార్ తెలిపారు. అదే విధంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బి.తిరుపతి రెడ్డి పరీక్ష కేంద్రాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఈస్‌గాం శివమల్లన స్వామి ఆలయంలో అభిషేక పూజలు

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు అభిషేక పూజలు నిర్వహించారు. ఇటీవల హనుమాన్ దీక్షను స్వీకరించిన ఆయన సోమవారం శివమల్లన్న స్వామి ఆలయంలో అభిషేక పూజలు నిర్వహించి సిర్పూర్ నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ అభిషేకం కార్యక్రమంలో లొనారే రవీందర్, జాడి దీపక్, బుర్రి సురేష్, సాద శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభయ్యాయి. విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముదుగానే చేరుకున్నారు. విద్యార్థులను క్షుణంగా పరిశీలించిన అనంతరం పరీక్ష కేంద్రాలను అనుమనించారు. మండలంలో మొత్తం ఎనిమిది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 1654 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావల్సి ఉండగా 1642 మంది హాజరు, 12 మంది గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి భిక్షపతి తెలిపారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోని ధన్గర్ గల్లీలో సోమవారం మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 96వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దేవోజి భూమేష్, సంఘం సభ్యులు కోలేకర్ శంకర్, మేత్రి సాయినాథ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## మోగిన పది పరీక్షల గంట

పెంబి, ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు సోమవారం మొదలయ్యాయి. పెంబి మండల కేంద్రంలోని జడ్పి హెచ్ఎస్ పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామని పరీక్షల సి.ఎస్.శ్రీనివాస్, డిఓ ప్రేమ్‌దాస్‌లు అన్నారు. వద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో మొత్తం 104 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు, పరీక్షల నిర్వహణ పకడ్బందీగా నిర్వహిస్తున్నామని అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నామని ఎస్సై రజినీకాంత్ తెలిపారు.

## వేసవిలో జార జాగ్రత్త

బోథ్, ప్రభాతవార్త:

పరీక్షలు ముగియగానే వేసవి సెలవులు వచ్చేస్తున్నాయొచ్, ఏలా పడితే అలా తిరుగొచ్చు. ఏమైనా చెయ్యొచ్చు అనుకునే విద్యార్థులను తమ తమ తల్లదండ్రులు స్వేచ్ఛగా ఆరుబయట తిరగకుండా చేసుకోవాలి. ఏప్రిల్, మే నెలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. పిల్లలు తమ స్నేహితులతో కలిసి సరదగా తిరగడానికి ఆటలు ఆడేందుకు చెట్లను ఆశ్రస్తూ చెరువులు, కొలనులలో ఈత కొట్టడానికి ఆకర్షితులై ఈత రాకున్న చెరువు పంట పొలాల్లో ఉన్న బావుల్లో పై నుంచి దూకుడు తీరా ఈత రాక మునిగిపోతారు. ఈత రాక చెరువులో మునిగి మరణించిన సంఘటనలు ఉన్నాయి. బ్యాచ్‌లుగా తిరుగుతూ మద్యం సేవిస్తూ మత్తు పదార్థాలకు అలవాటు పడి గొడవలకు దిగే అవకాశం ఉంది. మునుపెన్నడూ లేని విధంగా మండలంలో కొత్తగా



యువత గంజాయి, మట్కా,జూదం, బెట్టింగ్‌ల వైపు ఆకర్షితులై జేబులు ఖాళీ చేసుకుంటూ చెడు వ్యసనాల బారిన పడుతున్నారు. ఇటీవలే సాయినగర్ కాలనీకి చెందిన ఒక వెంచర్‌లో ఏకంగా మామిడి చెట్టుపైన ప్లాస్టిక్ తొట్టిని తయారు చేసి చెట్టుకు తగిలించి రోజు నీరు పోస్తూ కాలనీ వాసులకు కండ్లకు గంతలు కట్టినట్టు యువత గంజాయి మొక్కలను పెంచడం జరిగింది. ఒక్కసారిగా అటు పోలీసు వ్యవస్థను గ్రామస్తులను సైతం ఉలిక్కి పడేలా చేశారు. ఆ సంఘటన పలు పత్రికల్లో కూడా వచ్చింది. కానుక తల్లిదండ్రులు తమ పిల్లల పరీక్షలు ముగియగానే ఇంటి పట్టునే ఉండేట్లు చూసుకోవాలి. వారికి సరైన సూచనలు ఇస్తూ అభిప్రాయాలు తెసుకుంటూ చదువులకు సిద్ధమయ్యేలా మెటిరియల్ అందిస్తూ సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయాలి.

**కేసు నమోదు చేస్తాం...**

**- రవీందర్, బోథ్ ఎస్సై**



మైనార్ పిల్లలకు మోటార్ సైకిళ్ల ఇవ్వడం ద్వారా త్రీబుల్ రైడింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఎక్కువ డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా మైనార్ లకు మోటార్ సైకిల్ ఇచ్చిన బండి ఓనర్‌పై కేసు నమోదు చేయాల్సి వస్తుందని ఎస్సై రవీందర్ తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు వాగు, వంకలు తిరుగ వద్దని, మండుటెండలో తిరిగి వడదెబ్బకు గురికావద్దని సూచించారు. అలాగే ఉపాధి పనులకు వెళ్లే కార్మికులు సమయ పాలన పాటించాలని, అధికంగా మంచినీటిని తీసుకుంటూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు తమ వద్ద ఉంచుకోవాలని కోరారు.

## వ్యర్థ పదార్థాలతో వర్మికంపోస్ట్ తయారీ

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండల కేంద్రంలో గల నర్సాపూర్(డబ్ల్యు) అనే గ్రామంలో పంచాయతీ సెక్రికేషన్లు ఆవుపేడ, కూరగాయల వ్యర్థ పదార్థాలు, ఎండిపోయిన ఆకులతో నాణ్యమైన వర్మికంపోస్ట్‌ను తయారు చేయడం జరిగింది. ఈ వర్మికంపోస్టు గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో ఎంపిడివో, ఎంపివో సూచనల మేరకు సేంద్రియ ఎరువులను కిలో ప్యాకెట్లు తయారుచేసి గ్రామ ఐకెపి ఎస్‌హెచ్ జి డ్వాక్రా గ్రూపుల ద్వారా మార్కెటింగ్ చేయించడం జరిగింది. అదేవిధంగా ఇట్టి ప్యాకెట్లను జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా వర్మి కంపోస్ట్ ప్యాకెట్స్‌ని అధికారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ వర్మి కంపోస్ట్ సేంద్రియ ఎరువుల వలన మన ఇంటి ముందర ఉన్న పెరటితోటలో పండ్ల మొక్కలకుగాని, కూరగాయాల మొక్కలకు గాని వేసినట్లయితే మంచి దిగుబడి వస్తుందని, అలాగే ఎవరికైనా అవసరం ఉన్నట్లయితే జిల్లా డిఆర్‌డివో (డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసు) నుంచి పొందవచ్చని కలెక్టర్ సూచించడం జరిగింది.

## జోరుగా సాగుతున్న అక్రమ ఇసుక మాఫియా

వాంకిడి ,ప్రభాతవార్త:

మండలంలోని చికిలి వాగులోని ఇసుకను అక్రమార్కులు తోడేస్తూ సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. వాంకిడి



మండల కేంద్రంలో ఇసుక అక్రమ రవాణా దంగా జోరుగా సాగుతోంది. ఇంత జరుగున్నా అధికారులు పట్టించుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. మండల కేంద్రానికి చెందిన బడా రాజకీయ నాయకులు కొందరు ఇసుక వ్యాపారులు ఇసుక రవాణా చేస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. చికిలి,భీంపూర్ వాగు నుంచి అర్ధరాత్రి సమయంలో జేసీబి సహాయంతో ఇసుకను గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తూ అధిక రేటుకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని సహజ సంపదను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం దిశగా అధికారుల సమన్వయంతో కృషి

**.. జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారం దిశగా సంబంధిత అధికారులు సమన్వయంతో కృషిచేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టరేట్ చాంబర్‌లో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఆసిఫాబాద్ ఆర్ఆర్ కాలనీకి చెందిన పెందురు భువనేశ్వరి కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టు ఇప్పించాలని కోరింది. దహెగాం మండల కేంద్రానికి చెందిన ఆసంపెల్లి సత్తయ్య, నిట్టూరు వెంకటిలు తాము పేదవారమని దళితబందు పతకంలో తమను ఎంపిక చేయాలని కోరారు. రెబ్బెన మండలం మాధవాయిగూడకు చెందిన దుర్గం జ్యోతి తనకు సంబంధించిన స్థలంలో వేరే వ్యక్తులు ఇల్లు కట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని తన స్థలాన్ని రక్షించాలని కోరింది. అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా తమ భూములు కోల్పోయామని ఏడు సంవత్సరాలు పూర్తయినప్పటికి నష్టపరిహారం అందలేదని వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బెజ్జూర్ మండలం కాటేపల్లి, పోతెపల్లి శివారు రైతులు రమేష్, మల్లయ్య మొదైలన వారు వినతిపత్రం అందించారు. అదే విధంగా జిల్లాలోని ఆయా మండలానికి చెందిన పలువురు ఆర్జీదారులు తమ తమ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెఇలపారు. ఈ కార్యక్రమంలో సంబంధితశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మరుగునపడిన సాంకేతిక విద్య

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



సర్కారు బడుల్లో కార్పోరేట్‌కు ధీటుగా సాంకేతిక విద్యను అందించేందుకు 2008లో కంప్యూటర్లు అందజేసింది. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 1088 పాఠశాలలకు రెండు విడతలుగా కంప్యూటర్లను పంపిణీ చేసింది. ఒక్కో పాఠశాలకు 11 ప్రాథమిక పాఠశాలలకు 5 చొప్పున విద్యుత్ అంతరాయం కలుగకుండా జనరేటర్ సౌకర్యంతో పాటు ప్రింటర్లు కూడా అందజేసింది. వేతనాలు ఇవ్వకపోవడంతో బోధకులు రాక 2013 నుంచి కంప్యూటర్లు మరుగున పడి సాంకేతిక బోధన విద్య ఆగిపోయింది.

## ఆధ్యాత్మికంలో ప్రతి ఒక్కరూ ఉండాలి

**- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ధాన్యం తోనే ఆరోగ్య వంతమైన జీవితం లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. సోమ వారం తలమడుగు పూలాజీ బాబా ద్వారా కేంద్ర కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. తలమడుగులో ధ్యాన కేంద్రానికి ఎక్కువ మంది వస్తున్నందున స్థలం సరిపోవడం లేదని, రూ.5లక్షలు షెడ్ నిర్మాణం, ప్రహారిగోడ, గెటు, సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. 20 రోజుల్లోనే ఈపనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ఇందులో కమిటీ అధ్యక్షులు కాటిపెల్లి సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నీలగిరి అశోక్, ప్రధాన కార్యదర్శి కాటిపెల్లి సునీతారెడ్డి, కమిటీ సభ్యులు పొచ్చన్న, గణపతి, గంగారెడ్డి లింగాల రాకేష్, ఠాకూర్, రాకేష్, బాగిడి లక్ష్మీ, కాటిపెల్లి అనితారెడ్డి పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



ఏప్రిల్ నెలలో నిర్వహించే బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిబాపూలే, అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, కుల సంఘాలతో అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీన బాబు జగ్జీవన్‌రాం, 11వ తేదీన నిర్వహించే మహాత్మా జ్యోతిబాపులే జయంతి , ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఇద్దరు మహనీయులు నేటి యువతకు ఆదర్శ ప్రాయులని అన్నారు. భావితరాలకు ఈ మహనీయుల చరిత్ర తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని కుల సంఘాలు జయంతి వేడుకలకు హాజరు కావాలని కోరారు. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో కూడా వేడుకలకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, బీసి సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణరెడ్డి, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి సజీవన్, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త:



మండలంలో సోమ వారం రోజు జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షలో మొదటి పరీక్ష ఎలాంటి ఇబ్బంది లేకుండా సజా వుగా సాగింది. పరీక్షకు వచ్చే విద్యార్థులకు దుయం నగునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చల్లటి మినరల్ వాటర్‌ని అందజేసి తన సేవా భావాన్ని చాటుకున్నారు. ఎస్ఐ విజయ్ కుమార్ సమాజిక భద్రత, పరీక్ష కేంద్రం పరిశీలనతో పాటు ఎగ్జామ్ రాసి బయటకు వస్తున్న విద్యార్థులకు ఫ్రూట్స్ సలాడ్ అందజేసి ఆరోగ్యం మరియు ఎండాకాలంలో ప్రయాణం జాగ్రత్తల గురించి చెప్పారు. సమాజ సేలలో ఎప్పుడు తనవంతు బాధ్యతగా ఏదో ఒక సేవ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందనీయం అని అలాగే విద్యార్థులకు పరీక్షల వేళ మరికొంతమంది భాగస్వామ్య అయి సేవలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఉపాధ్యాయులు శ్రీధర్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు .

# రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**-ఈ నెల 8న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**-ఏఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త



రాష్ట్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ఏఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు దీమా వ్యక్తం చేశారు. సోమవారం నస్పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ నెల 8న నస్పూర్ పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగసభను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రజలు పార్టీలకు అతీతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసకురావడమే లక్ష్యంగా సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర గత నెల 16న బోథ్ నియోజక వర్గంలో ప్రారంభ మైందని ఈ నెల 8న సాయంత్రం 4గం॥లకు శ్రీరాంపూర్ గ్రతి మైదానం నుండి మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులతో పాదయాత్ర ప్రారంభమై నస్పూ ర్‌లోని సభ ప్రాంగణానికి చేరుకుంటుందని తెలిపారు. ఈ బహిరంగసభకు రాస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, ఏఐసిసి నాయకులు కే.సి వేణుగోపాల్, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ కేంద్రమంత్రులు జయరాం రమేష్, సల్మాన్ ఖుర్షిద్ తదితర కాంగ్రెస్ అగ్రనాయకులు హాజరవుతారని తెలిపారు. 9సంవత్స రాలుగా దేశంలో, రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తుందని అన్నారు. నీళ్ల, నిధుల, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసిఆర్ కాళేశ్వరం పేరుతో నీళ్ల మెదక్ జిల్లాకు తీసుకువెళ్లి మంచిర్యాలను ముంపుకు గురిచేశారని అన్నారు. సింగరేణి నిధులు ఇక్కడ ప్రాంతాలకు తరలిస్తున్నారని అన్నారు. ఇటీవల నిర్వహించిన టిఎస్‌పిసి పరీక్ష పత్రాల లీకేజితో యువతకు భారీ నష్టం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాడే ప్రజప్రభుత్వంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అసెంబ్లి ఎన్నికల్లో తనను మంచిర్యాల ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సి పల్ ఫ్లోర్ లీడర్ సురిమిల్ల వేణు, కౌన్సి ర్లు సంధ్యారాణి, సుమతి, నాయకులు బండారి సుధాకర్, భూపతి శ్రీను, సంపత్ రెడ్డి, కురిమిల్ల మహేష్, దేవేందర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డికొమురయ్య 96వ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను సోమవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నూనెల శ్రీనివాస్ ఆచారి ఆధ్వర్యంలో జిల్లా రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటి సభ్యులు తదితరులు హాజరై మాట్లాడారు. చరిత్రను గుర్తుచేసుకుంటూ భూమికోసం, భుక్తి కోసం దాస్య విముక్తి కోసం సామాన్యుడు సాధించిన సమరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. దొరతనాన్ని, రాజ్యాధికారాన్ని బొందపెట్టిన మహా పోరాటానికి నాంది పలికిన రోజన్నారు. ఆధిపత్య వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించి ఆ విప్లవానికి ఓ మనిషి చేసిన త్యాగం ప్రశ్నించే గొంతు అతను రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిషన్‌రావు, శ్రీనివాస్, వర్మ, గంగాధర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా మండవ వెంకటేశ్వర్లు నియామకం

హుజూర్‌నగర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ హుజూ ర్‌నగర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా మండవ వెంకటే శ్వర్లును నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్రఅధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండవ వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లా డుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ఎపుడు గుర్తింపు లభిస్తుందని, సామాన్య కార్యకర్తను గుర్తించి పెద్ద బాధ్యతను అప్పగించిన కాసాని జ్ఞానేశ్వర్‌కు కృతజ్ఞ తలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నియో జకవర్గ, పార్లమెంట్, రాష్ట్ర నాయకులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

## ఎస్సీ వర్గీకరణ విస్మరించవద్దు

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్‌మాదిగ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులైన అల్జాపూర్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్‌ను సోమవారం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ కలిసి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తక్షణమే జాతీయ బీజేపీ నాయకత్వాన్ని వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టే విధంగా ఒత్తిడి తేవాలని కోరారు. లేని పక్షంలో మాదిగల ఆవేదన, ఆగ్రహానికి బీజేపీ రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ కుడాల స్వామి మాదిగ, కాంబ్లే బాలాజీ మాదిగ, బరుకుంటి సుభాస్ మాదిగ, చిట్టి రవి మాదిగ, మోరే శ్రీకాంత్‌మాదిగ, అన్నేపగ అశోక్ మాదిగ, పాసుల శ్రీకాంత్ మాదిగ, గజ్జెల అశోక్ మాదిగ పాల్గొన్నారు.

## అల్ ఇండియా సైనిక్ స్కూల్‌కి లక్ష్య విద్యార్థిని ఎంపిక

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 3ః



జాతీయ స్థాయిలో జరిగే అల్ ఇండియా సైనిక్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో హాలియాలోని లక్ష్య పాఠశాలకు చెందిన విద్యార్థిని చందా దివ్య శ్రీ అర్హత సాధించినట్లు పాఠశాల యజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచి అర్హత సాధించిన విద్యార్థిని విద్య శ్రీని పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు నర్వనేని సతీస్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఐకేపి వివోల సమస్యలు పరిష్కరించాలి

**-సమ్మె దిశగా వివోఏలు**

దండేపల్లి, ప్రభాతవార్త



ఐకేపి వివోఏల సమస్యలు పరిష్కరించాలని సోమవారం దండేపల్లి శ్రీలక్ష్మీ మండల సమైక్య ఏపీఎం బ్రహ్మయ్య అధ్యక్షురాలకు అల్లంల అనితకు వినతి పత్రం సమర్పించారు. విఓఏల సమస్యలు పరిష్కరింకుంటే సమ్మెకు వెనుకాడమని తెలిపారు. ఈ సందర్భంగా ఐకేపి వివోఏలు మాట్లాడుతూ గత 20 సంవత్స రాలుగా పేద మహిళ కుటుంబాల కోసం వారిని ఆర్థికంగా సామాజికంగా సమానత్వంగా చైతన్య పరుస్తూ ఉత్పత్తదారులుగా తయారు చేస్తూ వ్యాపారులుగా మారుస్తు మండలంలోని మహిళా సంఘ సభ్యులు మనుగడకు జీవం పోసినదాంట్లో 46 మంది వివోఏల పాత్ర కీలకమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మమ్ములను గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. సోమవారం నుండి విధులను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. వివోలేల ప్రధాన సమస్యలు కనీస వేతనం నెలకు 26000 ఇస్తూ పిఆర్సి అమలు చేయాలని అట్టి గౌరవ వేతనం నేరుగా వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ద్వారా ఐడి కార్డు ఇవ్వాలని వివోఏలకు సాధారణ, ప్రమాదభీమా 20 లక్షలు కల్పించాలని, అర్హత కలిగిన వారిని సిసిలుగా పదొన్నతులుగా కల్పించాలని, ఆరోగ్య భీమా 10 లక్షల వరకు కల్పించాలని జీవో నెంబర్ 58ని సవరించి అనెక్సర్ 5ని రద్దు చేయాలి, ఎస్‌హెచ్‌జిలకు రావాలసిన 3500 కోట్ల వడ్డీ లేని రుణాలు చెల్లించాలని అభయ హస్తం ప్రీమియం వడ్డీతో సహా సంఘాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏల అధ్యక్షురాలు బొలిశెట్టి అనంత లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి బద్రి సత్తన్న, ఉపాధ్యక్షులు ముత్యం శ్రీనివాస్, కోశాఇకారి బొలిశెట్టి విజయ, విఓఏలు లింగాల వెంకటలక్ష్మీ, గొర్ల నీరజ, ముత్తే సరిత తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

జన్నారం, ప్రభాతవార్త



బీసీ సంఘాల ఆధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహనికి వినతి పత్రం సమర్పించారు. చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున ఢిల్లీలో పార్లమెంటు ముందర బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని జన్నారం మండలంలోని బీసీ సంఘాల నాయకులు మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహనికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు లేక రాజకీయ పరంగా అన్ని విధాలుగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే.ఏ నర్సిం హులు, ఆడేపు లక్ష్మీనారాయణ, కడర్ల నర్సయ్య, కోడూరి చంద్రయ్య, బాలసాని శ్రీనివాస్ గౌడ్, కసేట్టి లక్ష్మణ్, శ్రీపాద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించాలి

మేళ్ళచెరువు ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల కురిసిన ఈదురు గాలులు, వర్ష భీభత్సం వలన నష్టపోయిన మొక్కజొన్న, జొన్న, వరి పైర్లను రైతుసంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. తదుపరి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ మండల వ్యవసాయాదికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాలలో వట్టెపు సైదులు, హుస్సేన్, కందుల సుందర మౌళీశ్వరరెడ్డి, భావన ఆదినారాయణ, సత్యనారాయణ, నర్సింహారావు, కొండలు, అర్జున్‌రావు, హనుమంతరావు, పూర్ణయ్యతోపాటు నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.